తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
గురువారం
4 ఏప్రిల్ 2024
పేజీలు : 08



# ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేలా కృషి

## ఎలక్షన్ కమిషనర్ పలు కీలక చర్యలు

- రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మొదటి దశ ఈవిఎం ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి : కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 03 (జనంసాక్షి) :**
పారదర్శకంగా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మొదటి దశ ఈవిఎం, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్, వివి ప్యాడ్ యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని మేడ్చల్ మల్కాజ్గిరి పార్లమెంటరీ నియోజక వర్గ ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని వీసీ హాలులో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ లతో కలసి జిల్లా ఎన్నికల అధికారి ఈవిఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియను, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేపట్టామని అన్నారు. జిల్లాలోని మేడ్చల్ మల్కాజ్గిరి, కుకుట్ పల్లి, కుత్బుల్లాపూర్, ఉప్పల్ ఐదు నియోజకవర్గాలలో గల 2425 పోలింగ్ కేంద్రాలకు గాను, ఆన్ లైన్ ద్వారా ఈవీఎం యంత్రాలను కేటాయించడం జరిగిందన్నారు. జిల్లాలో ఉన్న మేడ్చల్ నియోజకవర్గం పరిధిలో 591 పోలింగ్ కేంద్రాలకు 738 కంట్రోల్ యూనిట్లు, 738 బ్యాలెట్ యూనిట్లు, 827 వివి ప్యాట్ లు కేటాయించగా, మల్కాజ్గిరి నియోజకవర్గానికి 418 పోలింగ్ కేంద్రాలకు 522 కంట్రోల్ యూనిట్ లు, 522బ్యాలెట్ యూనిట్లు, 585 వివి ప్యాట్ లను, కుకుట్ పల్లి, నియోజకవర్గం పరిధిలో 417 పోలింగ్ కేంద్రాలకు 521 కంట్రోల్ యూనిట్లు, 521 బ్యాలెట్ యూనిట్లు, 583 వివి ప్యాట్ లు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో 592 పోలింగ్ కేంద్రాలకు 740 కంట్రోల్ యూనిట్లు, 740 బ్యాలెట్ యూనిట్లు, 828 వివి ప్యాట్ లు, ఉప్పల్ నియోజకవర్గం పరిధిలో 407 పోలింగ్ కేంద్రాలకు 508కంట్రోల్ యూనిట్లు, 508 బ్యాలెట్ యూనిట్లు, 569 వివి ప్యాట్ లు, మొత్తం 3029 సియు లు, 3029 బియు లు, 3393 వివి ప్యాట్ లు కేటాయించడం జరిగింది. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్ లైన్ విధానం ద్వారా పారదర్శకంగా ర్యాండంబజేషన్ నిర్వహించి కేటాయించడం జరిగిందన్నారు. మొదటి ర్యాండమైజేషన్ కు సంబంధించిన హర్డ్ కాపీలు, సాఫ్ట్ కాపీలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రాజేశ్వర్ రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### వేసవిలో మళ్లీ మొదలైన

# ప్రైవేట్ టీచర్ల వెట్టి

## అడ్మిషన్లు తేవాలని యాజమాన్యాల ఒత్తిడి



**హైదరాబాద్, ఏప్రిల్ 3 (జనంసాక్షి) :**
రాష్ట్రంలో ప్రైవేట్ రంగంలో విద్యారంగ పటిష్టతకు పాటుపడుతూ సామాజిక సేవ చేస్తున్న ప్రైవేట్ టీచర్లను కార్మికులుగా గుర్తించి వారికి పెన్షన్,పిఎఫ్ తదితర సౌకర్యాలు కల్పించాలని, వారిని కార్మికుల గా గుర్తించాలని ప్రైవేట్ పాఠశాలల టీచర్ల యూనియన్ అధ్యక్షుడు షేక్ షబ్బీర్ అలీ అన్నారు. ఇప్పుటు ప్రైవేట్ టీచర్లు అనేక వృత్తిగతమైన ఇబ్బందులు ఎదుర్కొటున్నా రని అన్నారు. ఈ క్రమంలో మళ్లీ విద్యా వ్యాపారం

మిగితా 2లో

# బీఆర్ఎస్‌కు బిగ్ షాక్

- ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, పామేన భీమ్ భరత్ సమక్షంలో రేగడి ఘనపూర్ మాజీ సర్పంచ్‌లు బిఆర్ఎస్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో భారిగా చేరిక
- గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానన్న కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి



### ప్రతినెల ఎన్నికల నియమావళి ప్రకారము

# ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించాలి

## జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి

**వికారాబాద్ రూరల్ ఏప్రిల్ 3 (జనం సాక్షి) :**
ప్రతి నెల ఎన్నికల నియమావళి ప్రకారం ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఇవిఎం స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి. బుధ వారము స్తానిక తహసిల్దార్ కార్యాలయం లో ఉన్న ఇవిఎం స్ట్రాంగ్ రూమ్ దగ్గర పూర్తి బద్రత, పోలీస్ బందోబస్తు వీటన్నింటిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. చుట్టూ పరిసరాలను పరిశీలించి అక్కడున్న సిబ్బంది కి తగు సూచనలు చేశారు.త్రాగు నీరు మౌళిక వసతులు ఏర్పాటు చేయా లనీ సిబ్బందికి ఆదేశించారు. రిజిస్టర్‌లను తనిఖీ చేసి రిజిస్టర్‌లో సంతకాలు చేశారు. కలెక్టర్‌తో పాటు తహసిల్దారు లక్ష్మి నారాయణ,



ఎన్నికల విబాగం శ్రినివాష్, నర్శింహా రెడ్డి ఉన్నారు.

### మహనీయుల జయంతి ఉత్సవాలను

# జయప్రదం చేయాలి

- ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి
- మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం
- దళిత ప్రజాసంఘాల ప్రతినిధులు



# వేసవిలో మళ్లీ మొదలైన ప్రైవేట్ టీచర్ల వెట్టి



మొదలయ్యిందన్నారు. పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దే పెద్ద బాధ్యతను మోస్తున్న ప్రైవేట్ టీచర్లు అంతకుమించిన సమస్యలనూ భరిస్తున్నారు. పనిగంటలు పెంచి, ఇతర పనులను కూడా విధుల్లో చేర్చి ప్రైవేట్ టీచర్లను తీవ్ర ఇబ్బందు లకు గురిచేస్తున్నారు. ముఖ్యంగా వేసవిసెలవుల్లోనూ విధులు నిర్వహించాలని యాజమాన్యాలు హుకూం జారీ చేస్తున్న తీరు తమను వెట్టి కార్మికులుగా చేస్తోందని అన్నారు. టీచర్లనే సేల్స్ మ్యాన్‌లను చేస్తూ ఇంటింటికి తిరిగి విద్యార్థుల సంఖ్యను పెంచాలని ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. ప్రైవేట్ టీచర్లకు నిబంధనల ప్రకారం ఇవ్వాల్సిన సెలవుల్లోనూ వివక్ష చూపుతున్నాయి వేసవి సెలవులను సైతం యాజమాన్యాలు సరిగా ఇవ్వకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. వేసవి సెలవుల్లో విద్యార్థుల అడ్మిషన్లు పెంచే పనిని కూడా టీచర్లకే అప్పజెప్పడం దారుణం అన్నారు. వేసవిలో జీతాలుకూడా ఇవ్వడం లేదన్నారు. ధైర్యం చేసి ఏ టీచరైనా ప్రశ్నిస్తే ప్రైవేట్ అంటే ఇలానే ఉంటుందని, ఉంటే ఉండండి లేకుంటే వెళ్లిపోండని హుకూం జారీ చేస్తున్నాయని అన్నారు. ప్రైవేట్ టీచర్లు తెలంగాణ రాష్ట్రంలో 3 లక్షల మందికి పైగా ఉన్నారని దాదాపు తెలంగాణలోని 90 శాతం మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత వీరిపై ఉందన్నారు.

ఉద్యోగం ఉండాలంటే ఇవన్నీ చేయాలని యాజమాన్యాలు ఆదేశాలు జారీ చేస్తున్నాయి. దీంతో తప్పని పరిస్థితిలో ప్రైవేట్ టీచర్లు అన్ని పనులు చేయాల్సి వస్తుందన్నారు. ప్రైవేట్ టీచర్ల ఉద్యోగ భద్రత గాలిలో దీపం లాంటిదని, ఎప్పుడు ఉంటుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి ఉందన్నారు. ఊడిగం చేస్తున్న ఉద్యోగభద్రత లేదన్నారు. దీంతో అభద్రతా భావంతో ప్రైవేట్ టీచర్ కొట్టుమిట్టా డుతున్నాడు. అసలే అర కొర జీతాలు ఇస్తూ, మరోవైపు అన్ని పనులు నెత్తిన వేస్తూ ఎదురు చెప్పితే ఉద్యోగాలు ఉండవని యాజమా న్యాలు బ్లాక్‌మేల్ చేస్తున్నాయని పలువురు ప్రైవేట్ టీచర్లు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠాలు చెబుతూ, ఇతర రాత పనులు చేస్తూ క్లర్క్‌గా, విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు క్యాన్వాసింగ్ కూడా చేస్తూ ప్రచారకర్తలుగా పనులు నిర్వహిస్తున్నారు. దీంతో పనుల ఒత్తిడిలో అసలు పని బోధన చేయలేక పోతున్నామని ప్రైవేట్ టీచర్లు వాపోతున్నారు. వేల రూపాయలను విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వివిధ ఫీజుల పేరుతో యాజమా న్యాలు వసూళ్లు చేస్తూ ఖజానా నింపుకుంటున్నాయి.

పాఠశాల ఆస్తులను పెంచు కుంటున్నాయి. కాని అటు విద్యార్థులకు, ఇటు ఉపాధ్యా యులకు సరైన సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. తమ సమస్యలను గతంలో అనేకసందర్భాల్లో అధికారులకు, మంత్రులకు వివరించినా పట్టించు కోవడం లేదన్నారు. ముఖ్యంగా మహిళా టీచర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాల సాధారణ సమయాలతో పాటు ప్రత్యేక తరగతుల పేరుతో గంటల కొద్దీ క్లాసులు ఏర్పాటు చేయడంతో మహిళా ఉపాధ్యాయులు శారీరక సమస్యలకు గురవుతున్నారు. పి.ఎఫ్, వైద్య, ఇతర సదుపాయాల నిమిత్తం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. తమ సమస్యలపై ఆయన సానుకూలంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చిన అమలు కావడం లేదని అన్నారు.

## మర్పల్లి మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయండి.

- ఆధార్ దిగాలంటే ఇతర ప్రాంతాలకు వెళ్ళవలసిందే
- వేలల్లో ఖర్చు పెట్టుకుంటున్న జనం




**మర్పల్లి ఏప్రిల్ 03 (జనం సాక్షి)** మర్పల్లి మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం ఆధార్ కార్డు లేకుండా ఎటువంటి పని జరగడంలేదు. ఇంట్లో నుంచి కాలు బయటపెడితే ఆధార్ తప్పనిసరిగా మారింది. ఇంత ప్రాధాన్యం ఉన్న ఆధార్ సెంటర్లు ప్రతి మండల కేంద్రంలో ఉండాల్సి ఉంది. కానీ మర్పల్లి మండలంలో మాత్రం ఆధార్ సెంటర్ లేకపోవడంతో జనం అవస్థలు పడుతున్నారు. కొత్త ఆధార్ కార్డులతో పాటు ఆధార్ లో ఏవైనా చిన్న మార్పులకైన ఇతర ప్రాంతాలకు వెళ్లకతప్పడంలేదు. పనులను మానుకొని మరి వికారాబాద్, సదాశివ పేట్, సంగారెడ్డి, బంటారం, మోమిన్ పేట్ తదితర ప్రాంతాలకు వెళ్లి ఆధార్ సెంటర్ల వద్ద పడిగాపులు కాస్తున్నారు. కొన్ని చోట్ల టోకెన్లు జారీ చేస్తుండటంతో టోకెన్ తీసుకొని మరుసటి రోజు ఆధార్ లో మార్పుల కోసం వెళుతున్నట్లు జనం చెబుతున్నారు. ఆధార్ కార్డు కు ఫోన్ నెంబర్ లింకు, పేరు మార్పులు చేర్పులు, అడ్రస్ మార్పు ఇలా నిత్యం ఎంతోమంది ఇతర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే అన్ని సంక్షేమ పథకాలకు ఆధార్ కార్డు కూడా తప్పనిసరి కావాల్సి ఉంది. ఇతర ప్రాంతాలకు వెళుతున్న వారికి ప్రయాణ ఖర్చు కూడా భారమైతుంది. ఇక్కడ ఆధార్ సెంటర్ ఉంటే రూ.50 లో అయిపోయేది.. వేరే ప్రాంతాలకు వెళుతుండటంతో రూ.250 వరకు ఖర్చు అవుతుంది. ఇలా అటు సమయంలో పాటు ఇటు డబ్బులు కూడా ఎక్కువ ఖర్చు అవుతున్నాయని జనం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మర్పల్లి మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ ని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని జనం డిమాండ్ చేస్తున్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్

**కాప్రా, ఏప్రిల్ 3 (జనంసాక్షి) :**
కాప్రా సర్కిల్ కు చెందిన బీజేవైఎం నాయకుడు నాగపురి నవీన్, స్నేహ ల వివాహ వేడుకలలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ బిజెపి అధ్యక్షుడు, రైల్వే బోర్డు సభ్యులు నాదం, ఎం లక్ష్మణ్ గౌడ్, ఉప్పల్ అసెంబ్లీ బిజెపి మీడియా సెల్ కన్వీనర్ తాళ్ల ఆనంద్ గౌడ్, బీజేవైఎం మల్కాజ్గిరి అర్బన్ జిల్లా అధ్యక్షులు చల్లా ప్రభాకర్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రేగొండ వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్టీ మోర్చా మాజీ అధ్యక్షులు ఇస్లావత్ హరినాయక్, చర్లపల్లి డివిజన్ యువమోర్చా అధ్యక్షుడు వరగంధం రాంబాబు తదితరులు

# శేరిలింగంపల్లిలో తాగునీటి ఎద్దడి లేకుండా చూడండి

### అధికారులకు ఎమ్మెల్యే అరికెపూడి అల్టిమేటం

శేరిలింగంపల్లి ఏప్రిల్ 03 (జనంసాక్షి) :
మండుతున్న ఎండలతో ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం అగ్నిగుండంగా మారిందని, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రజలు మంచినీటి కోసం అల్లాడుతున్నారని, అధికారులు జవాబుదారీతనంతో పనిచేసి ఎక్కడ తాగునీటి ఎద్దడి లేకుండా చూడాల్సిన అవసరం ఉందని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ స్పష్టం చేశారు. ఈ మేరకు బుధవారం మియాపూర్ ఎమ్మెల్యే క్యాప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే అరికెపూడి మాట్లాడుతూ... ఎండాకాలంలో బాలుడి భగభగ ముందే ప్రారంభమైందని, విషయా న్ని దృష్టిలో పెట్టుకొని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మంచి నీటి ఎద్దడి లేకుండా చూడలని, మంచి నీటి సరఫరా వ్యవస్థలో అంతరా యం లేకుండా ప్రజలకు స్వచ్ఛమైన త్రాగు నీరు అందించడమే ధ్యేయంగా జలమండలి అధికారులు పని చేయాలని గాంధీ ఆదేశించారు. నీరు కలుషితమవుతే డయేరియా, అతి సారవంటే వ్యాధులు ప్రబలి పరిస్థితులు చేయి దాటి పోతాయని, ఆరోగ్య



విషయాలను గమనంలో పెట్టుకొని అటు అధికారులు, ఇటు ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. మండుతున్న ఎండలతో నీటి వినియోగం పెరుగుతుందని, నీటి కొరతను సాకుగా చూపి ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దని, ఏది ఏమైనా శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో రక్షిత మంచినీటి కొరత లేకుండా చూడాలని ఎమ్మెల్యే హెచ్చరించారు.

ఇప్పటికే తనకు నియోజకవర్గం పరిధిలోని చాలా ప్రాంతాల నుండి ఫిర్యాదులు అందుతున్నాయని, చాలా ప్రాంతాలలో లో ప్రెషర్ ఉండగా... మరికొన్ని ప్రాంతాలలో ఇప్పటికే గత నాలుగు రోజులుగా మంచినీటి సరఫరాను కొనసాగించడం లేదని ఎమ్మెల్యే దుయ్యబట్టారు. పరిస్థితి చేయి దాటకముందే అధికారులు సర్దుకుంటే మేలని అరికెపూడి గాంధీ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎసిబికి చిక్కిన టౌన్‌ప్లాన్ అధికారి

**హైదరాబాద్, ఏప్రిల్ 3 (జనంసాక్షి) :**
భవన నిర్మాణం అనుమతి కోసం లంచం తీసుకుంటుండగా టౌన్ ప్లానింగ్ అధికారిని ఎసిబి అధికారులు బుధవారం రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఎల్‌బి నగర్ చింతకుంటకు చెందిన జితేందర్ రెడ్డి బిల్డింగ్ కట్టుకునేందుకు అనుమతి కోసం దరఖాస్తు చేశాడు. డైరెక్టరేట్ ఆఫ్ టౌన్ ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌లో డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేస్తున్న జగన్‌మోహన్ అనుమతి కోసం రూ.50,000లు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఎసిబి అధికారులను ఆశ్రయించాడు. వారి సూచనల మేరకు జగన్‌మోహన్‌కు రూ.50,000 ఇస్తుండగా ఎసిబి అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. డిప్యూటీ డైరెక్టర్‌ను అదుపులోకి తీసుకున్న ఎసిబి అధికారులు నాంపల్లిలోని ఎసిబి కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించారు.

## మహనీయుల జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలి

**తాండూరు ఏప్రిల్ 3(జనంసాక్షి) :** నియోజకవర్గ దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావు జయంతి తాండూరు పట్టణంలో 5 వ తేదిన నిర్వహించే కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని దళిత ప్రజాసంఘాల ప్రతినిధులు పిలుపునిచ్చారు. తాండూర్ మున్సిపల్ కమిషనర్ కు వినపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో జన్మించిన మహనీయుల వారి ఆశయాలను ఆలోచనలను ఏప్రిల్ ఒకటో తేదీ నుండి నెల చివరి వరకు ఊరు ఊరు వాడ వాడ మనిషి మనిషికి బోధిద్దాం మహనీయులు కోరుకున్న మనుషుల మధ్య అసమానతలు లేని అన్యాయాలు దోపిడీలు కులము కుల వివక్ష లేని మానవియ సమాజాన్ని మనిషిని మనిషి గౌరవించే మనిషిని మనిషి ప్రేమించే సమాజాన్ని నిర్మిద్దాం ప్రజలందరూ ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా సాంస్కృతికంగా అభివృద్ధి జరగడానికి పోరాడుదాం. ఏప్రిల్ 5న బాబు జగజీవన్ రావ్, ఏప్రిల్ 11న మహాత్మ జ్యోతిరావు పూలే ,ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మించారు, వారి యొక్క అడుగుజాడల్లో నడుద్దాం వారి జయంతులను విజయవంతంగా జరపడానికి ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనారిటీ ప్రజలు, మేధావులు, విద్యావంతులు, కవులు, కళాకారులు పాల్గొనవలసిందిగా కోరారు. ఈ మహనీయుల జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శోభరాణి, సిఐటియు జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బుగ్గప్ప ,ఎస్సీ, ఎస్టీ, బీసీ ,మైనారిటీల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కొత్తూరు చంద్రయ్య ,డి అంజిలయ్య ,బలరాం, వై. రాములు, దాస్ నర్సిములు ,రఘు, లచ్చుప్ప, దళిత ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కు బిగ్ షాక్



**చేవెళ్ల, ఏప్రిల్ 03 (జనంసాక్షి)** బుధవారం చేవెళ్ల మండలం రేగడి ఘనపూర్ గ్రామానికి చెందిన నేతలు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ నేతృత్వంలో మరియు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ లు తిప్పని రాంరెడ్డి, రాయికంటి నర్సింహులు, మాజీ సర్పంచ్ షాబాద్ నర్సింహులు, మాజీ ఉప సర్పంచ్ లు బాల్ రెడ్డి, యాదయ్య, స్కూల్ చైర్మన్ కిష్టయ్య, పాండు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈదుల పల్లి రాములు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి రంజిత్ రెడ్డి హస్తం పార్టీ కండువ కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. అనంతరం ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ...రేగడి ఘనాపూర్ గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్ని హామీ ఇచ్చారు. ఘనాపూర్ కోల్డ్ స్టోరేజ్ నిర్మాణంతో రైతు సంక్షేమానికి నిరంతరం పాటుపడుతాన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మార్పు చెందాలని చూచించారు. పిల్లలు భవిష్యత్తుకు చదువు అనే పునాదులు బలంగా ఉండాలన్నారు. బిఆర్ఎస్ పార్టీకి మాజీ సర్పంచ్లు నాయకులు రాజీనామా చేయడంతో రేగడి ఘనపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీలో ఒకరిద్దరు తప్ప ఆ పార్టీ ఖాళీ అయిందన్నారు. వాళ్లు కూడా ఎంపీ ఎలక్షన్ ముందు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చు కుంటాన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జానమోళ్ల సత్యనారాయణ రెడ్డి, మల్లారెడ్డి, షాబాద్ నర్సింహులు, యాదిరెడ్డి, మల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాంబాబు, బ్యాగరి యాదయ్య, వెంకటేష్, శ్యామ్, కృష్ణ, హరీశ్వర్ రెడ్డి తదితులున్నారు.

## నాగారం బీజేపీలో భారీ చేరికలు..

**కీసర, ఏప్రిల్ 3(జనంసాక్షి) :** మేడ్చల్ అసెంబ్లీ ఎమ్మెల్యే కంటెస్టెంట్ అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి సమక్షంలో నాగారం వెస్ట్ గాంధీనగర్ కాలనీ అధ్యక్షుడు ఒంటేరు మధుసూదన్ రెడ్డి, రవి చారి, ఎండి కాసిం, కృష్ణారెడ్డి లతో కలిసి పలువురు కాలనీవాసులు బుధవారం చైర్మన్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఏనుగు సుదర్శన్ రెడ్డి పార్టీ కండువతో సత్కరించి బిజెపిలోకి ఆహ్వానించారు, కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దొడ్డి కొమరయ్య 97వ జయంతి ఉత్సవాలు

**తాండూరు ఏప్రిల్ 3(జనంసాక్షి)** దొడ్డి కొమరయ్య 97వ జయంతి కార్యక్రమం తాండూరు డివిజన్ అధ్యక్షులు నాగారం జగదీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు .బుధవారం తాండూరు పట్టణం యశోద నగర్ కాలనీ పార్కులో దొడ్డి కొమురయ్య విగ్రహానికి కురుమ సంఘం తరపున ఘనమైన నివాళులు అర్పించారు. అనంతరం వివిధ పార్టీల నాయకులు కలిసి దొడ్డి కొమరయ్య విగ్రహానికి పూల మాలలు వేసి అమర్ రహే దొడ్డి కొమురయ్య అంటూ నినాదాలు చేస్తూ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం .బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజు గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ కొరకు పోరాటం చేసిన వీరుల త్యాగాలు దాచిపెట్టడం వల్ల ఇంకా ఎందరో జీవిత చరిత్రలు మనకు తెలియకుండా చేసినప్పటికీ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ కొరకు పోరాటం చేసి ప్రాణ త్యాగాలు చేసిన వీరుల పేర్లు తెరపైకి తేవడం అందులో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య ఒక్కరని కొనియాడారు అనంతరం బిజెపి పట్టణ అధ్యక్షుడు నాగారం మల్లేశం మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య లాంటి వీరుల త్యాగాలను పాఠ్యపుస్తకంలో చేర్చాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.సిపిఐ నాయకులు శ్రీనివాస్



మాట్లాడుతూ నైజాం పరిపాలనలో భూమి కొరకు భుక్తి కొరకు పోరాటం చేసిన వీరుల త్యాగాలని మనమందరం గుర్తించుకుంటూ మన పిల్లల తరాలకు తెలియాలంటే ఇలాంటి జయంతిలో వర్ధంతిలు ఉత్సవాలు జరుపుకోవాలని వాళ్ల త్యాగాలని మనం స్మరించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది అని తెలిపారు. కురుమ సంఘం గౌరవ అధ్యక్షులు లాయర్ గోపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కురుమ కుల సోదరుడు దొడ్డి కొమరయ్య జయంతి వర్ధంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలని గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించడం చాలా సంతోషదాయ కమని ఇలాంటి వీరుల త్యాగాలు మర్చిపోలేనివని ఆ మహనీయునికి ఈరోజు పూలమా లేయడం నా అదృష్టంగా భావిస్తున్నానని చాలా గర్వంగా ఉండంటూ కొనియాడారు. తాండూర్ డివిజన్ కురుమ సంఘం అధ్యక్షులు నాగారం జగదీష్ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య కురుమ కుల సోదరుడైనందున మాకు మా కులానికి చాలా గౌరవం తీసుకురావడం ఆనాటి దొరలను ఎదురించి పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి అమరుడైన దొడ్డి కొమురయ్య 97వ జయంతి జరుపుకోవడం కుల సోదరులందరికీ గౌరవంగా ఉందంటూ తెలిపారు. పూజారి పాండు మాట్లాడుతూ మన కులంలో పుట్టిన మారేడు ఆనాటి నిజాం నిరంకుశ పరిపాలనకు వ్యతిరేకంగా భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కొరకు తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన తెలంగాణ తొలి పులి కేక నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు తెలంగాణ భగత్ సింగ్ పేరు తెచ్చుకున్న మన దొడ్డి కొమరయ్య గారి విగ్రహానికి పూలమాలలు వేసి పుట్టినరోజు జరుపుకోవడం చాలా గర్వంగా ఉందంటూ తెలిపారు .ఈ కార్యక్రమంలో కురుమ సంఘం సభ్యులు గౌడి వెంకటేశం ,ఎంపీపీ రమేష్, జినుగుర్తి నర్సింలు, గౌతపురం జన్య నాగప్ప, ప్రగతి కోచింగ్ సెంటర్ శ్రీశైలం , వివిధ మండలాల అధ్యక్షులు గ్రామ కమిటీ అధ్యక్షులు తాండూరు పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ప్రెస్‌క్లబ్‌లో దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**టీడబ్ల్యూజెఎఫ్ మేడ్చల్ జిల్లా కోశాధికారి బెల్దే అశోక్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 03 (జనంసాక్షి)** : ఉప్పల్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన దాడి అమానుషమని టీడబ్ల్యూజెఎఫ్ మేడ్చల్ జిల్లా కోశాధికారి బెల్దే అశోక్ తీవ్రంగా ఖండించారు. మీడియాపై దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉప్పల్ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశం జరుగుతున్న సమయంలో బిజెపి నాయకులు, ఈటల అనుచరులు జరిపిన దాడిని, పత్రికా స్వేచ్ఛను హరిస్తుందని అన్నారు. మాజీ మంత్రి, బిజెపి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ కు వ్యతిరేకంగా, ఉప్పల్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లోకి కొంతమంది బిజెపి నాయకులు



అక్రమంగా ప్రవేశించి, మీడియా సాక్షిగా దాడులకు పాల్పడడం, అడ్డువచ్చిన మీడియా ప్రతినిధులను నెట్టివేయడం ఏమాత్రం సహించరానిది అని అన్నారు. భావ ప్రకటన స్వేచ్ఛ ప్రతి ఒక్కరి హక్కు అని, రాజకీయ నాయకులు దాడులకు పాల్పడడం భావ ప్రకటన స్వేచ్ఛను హరించడమేనని, ఇలాంటి దాడులను యావత్ జర్నలిస్టు లోకం సహించదన్నారు. ఈ దాడి మీడియా పై జరిగిన దాడిగా మేం తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. మీడియా సమావేశంలో బిజెపి నాయకులు అక్రమంగా చొరబడి, విలేకరుల వద్ద ఉన్న మైకులు, లోగోలను తీసుకొని దాడి చేయడం, కుర్చీలను విరాగొట్టడం మీడియా ప్రతినిధులను నెట్టివేయడం తాము తీవ్రంగా ఖండిస్తున్నామ న్నారు. ప్రెస్ క్లబ్ లో దుశ్చర్యలకు చర్యలకు పాల్పడిన బిజెపి నాయకులపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఉప్పల్ ప్రెస్ క్లబ్ నాయకులకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ, ఉప్పల్ పోలీసులు జరిగిన సంఘటన వివరించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# మళ్లీ ప్రధాని మోడీనే : వైఎస్ఆర్

**బీజేపీలోకి పలువురి చేరిక**

**కీసర, ఏప్రిల్ 03 (జనంసాక్షి)** : మళ్లీ ప్రధాని మోడీనే అన్ని మేడ్చల్ నియోజకవర్గం కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ పాలనకు ఆకర్షితులై బుధవారం నాగారం మున్సిపాలిటీలోని 14వ వార్డు వెస్ట్ గాంధీనగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు, పలువురు నాయకులు చైర్మన్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో, మేడ్చల్ అసెంబ్లీ కంటెస్టెంట్ ఎమ్మెల్యే బిజెపి అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. వీరికి ఏనుగు సుదర్శన్ రెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అత్యధిక సీట్లు గెలుస్తుందన్నారు. మల్కాజ్గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ను భారీ మెజారిటీతో గెలిపించుకోవడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.



ప్రతి కార్యకర్త ఈటల రాజేందర్ గెలుపు కు కృషి చేయాలన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీ తరపున గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి, కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, నాగారం వెస్ట్ గాంధీనగర్ కాలనీ ప్రెసిడెంట్ ఒంటేరు మధుసూదన్ రెడ్డి, రవి చారి, ఎండి కాసిం, కృష్ణారెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

# శివాజీ సేవలు చిరస్మరణీయం



**నాగారం చైర్మన్ చంద్రారెడ్డి**

**కీసర, ఏప్రిల్ 03 (జనంసాక్షి)** : ధైర్యానికి, దేశభక్తికి, దైవభక్తికి, ధీరత్వానికి మారుపేరైన శివాజీని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలనినాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి అన్నారు. బుధవారం నాగారం మున్సిపాలిటీ లోని మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ చంద్రారెడ్డి మాట్లాడుతూ.. ధర్మాన్ని మనం కాపాడితే, ధర్మం మనల్ని కాపాడుతుందన్నారు. దేశానికి శివాజీ చేసిన సేవలు మరవలేవన్నారు. దేశం, ధర్మం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు కాగితాల నిత్యానందం, టి.మాధవరావు, నక్కకిషోర్ గౌడ్, సూర్య శేఖర్ రెడ్డి, అక్కాల సురేష్ కుమార్, డి.శ్రీకాంత్ గౌడ్, ప్రధాన కార్యదర్శి రామక్కపేట రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఓల్లాల శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శులు భానుప్రకాష్, జూపల్లి నరేష్, రాకేష్ గౌడ్, సురేందర్ రెడ్డి, కమలాకర్, ఫణికుమార్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# హిమాయత్ సాగర్ సర్వే నంబర్ 37లో అక్రమ నిర్మాణాలకు కూల్చివేత



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 3 (జనంసాక్షి)** : గండిపేట మండలంలో అక్రమ నిర్మాణాలపై ఉక్కు పాదం మోపుతున్న రెవెన్యూ అధికారులు. బుధవారం గండిపేట మండల తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలతో హిమాయత్ సాగర్ సర్వే నంబర్ 37 లోని ప్రభుత్వ స్థలం చుట్టూ పాతిన పెద్ద నిర్మాణం ను రెవెన్యూ అధికారులు జెసిబి సహాయంతో కూల్చివేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలు, భూ కబ్జా లకు పాల్పడిన ఎంతటి వారిపై ఉపేక్షించేది లేదని, అట్టి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# విధుల్లో ఉన్న ఎస్ఐపై దురుసు ప్రవర్తన

**ఇద్దరిపై కేసు నమోదు**

**చేవెళ్ల, ఏప్రిల్ 03 (జనంసాక్షి)** : విధుల్లో ఉన్న ఎస్ఐపై దురుసుగా ప్రవర్తించి, విధులకు ఆటంకం కలిగించిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదైన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్‌లో చోటు చేసుకున్నది. ఎస్ఐ ప్రదీప్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం...బుధవారం మండల పరిధిలోని అంతారం గ్రామానికి చెందిన జుట్ట కుమార్‌తో కేసు విషయమై డ్యూటీలో ఉన్న ఎస్ఐ బ్రహ్మంతో మాట్లాడుతుండగా అదే గ్రామానికి చెందిన మాదిగ అనంతయ్య, అతని తమ్ముడు మాదిగ సురేష్ ఇద్దరు జుట్టు కుమార్‌తో గొడవకు దిగడంతో ఎస్ఐ సద్దుమణిగించే క్రమంలో ఎస్ఐ బ్రహ్మంపైకి వెళ్లి నువ్వు డ్యూటీ ఎలా చేస్తావో చూస్తామని బెదిరించారని తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న ఎస్ఐ బ్రహ్మం తో దురుసుగా ప్రవర్తించడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ ప్రదీప్‌కుమార్ తెలిపారు.

# నూతన గృహప్రవేశంలో పాల్గొన్న జెడ్పీటీసీ



**దోమ ఏప్రిల్ 3(జనం సాక్షి)** : దోమ మండల పరిధిలోని బొంపల్లి తండలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాంజ్య నాయక్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పీటీసీ నాగిరెడ్డి,దోమ మాజీ సర్పంచ్ కె రాజిరెడ్డి,బొంపల్లి ఎంపిటిసి రాములు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాన్య నాయక్, హరిచందర్ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**మర్పల్లి ఏప్రిల్ 03 (జనంసాక్షి)** ప్రమాదవశాత్తు చింత చెట్టు పై నుండి కింద పడి, చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మర్పల్లి మండల పరిధిలోని పట్లూర్ గ్రామంలో చోటు చేసుకుంది. పట్లూర్ గ్రామానికి చెందిన దప్పు రాజు (35) రోజు కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగించేవాడు. మంగళవారం గ్రామ శివారులో ఉన్న తుమ్మలపల్లి గ్రామానికి చెందిన మల్లేశం పటేల్ పొలంలో చింతపండు రాల్పడానికి వెళ్ళాడు. ప్రమాదవశాత్తు చింత చెట్టు పై నుంచి క్రిందపడి తలకు కాళ్లకు గాయాలు అయ్యాయి. అదే గ్రామానికి చెందిన వ్యక్తి కుటుంబ సభ్యులకు తెలియపరచగా సంఘటన స్థలానికి వెళ్లి, గాయపడిన వ్యక్తిని సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం ఉస్మానియా హాస్పిటల్ కి తీసుకు వెళ్లగా మంగళవారం సాయంత్రం మృతి చెందాడు. మృతుని తండ్రి అంతయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మర్పల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపారు.

# ఎన్నికల శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### పోలింగ్ లో ఎన్నికల అధికారులదే కీలక బాధ్యత
### సహాయ రిటర్నింగ్ అధికారి ఆర్డీవో ఎం. శ్రీనివాసరావు

**తాండూరు ఏప్రిల్ 3(జనంసాక్షి) :** ఎన్నికల శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సహాయ రిటర్నింగ్ అధికారి ఆర్డీవో ఎం. శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలో ని ప్రభుత్వ నెంబర్ 1పాఠశాలలో పార్లమెంటు ఎన్నికలలో విధులు నిర్వహించబోయే ప్రిసైడింగ్ అధికారులకు సహాయ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా ఆర్.డి.ఓ ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలలో ప్రిసైడింగ్ అధికారులు సహాయప్రసరింగ్ అధికారులు పారదర్శకతతో పనిచేసి, ఎన్నికలను విజయవంతం చేయాలని సూచించారు. ఏవైనా సందేహాలు ఉంటే మాస్టర్ ట్రైనర్ల వద్ద సందేహాలను నివృత్తి చేసుకోవాలని తెలిపారు . 300 పోలింగ్ సిబ్బందికి గాను 257 మంది



పోలింగ్ సిబ్బంది శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు . గైర్హాజరు అయిన పోలింగ్ సిబ్బంది రేపటి శిక్షణ కార్యక్రమంలో పాల్గొనని యెడల వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోనుటకు జిల్లా కలెక్టర్ కి నివేదించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు తారా సింగ్ , కిషన్ , వెంకటేష్ , ముని రుద్దీన్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## శామీర్‌పేట్ గురుకుల మహిళ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల ప్రాజెక్టు ప్రదర్శన



**శామీర్ పేట్ (జనంసాక్షి ):**తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల జగద్గిరిగుట్ట కళాశాలలో కళా శాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రాత్ ఆధ్వర్యం లో బుధవారం విద్యార్థుల కంప్యూటింగ్ ప్రాజెక్ట్స్ ప్రదర్శన కార్యక్రమం నిర్వ హించారు . దీనిలో భాగంగా ఆర్ పి ఎఫ్ రాస్బెరి పై ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులు చేసిన స్టూడెంట్స్ ప్రాజెక్ట్స్ ప్రదర్శన పేరుతో కళాశాలలో ఉదయం 9 గంటల నుండి నాలుగు గంటల వరకు ప్రాజెక్ట్స్ ప్రదర్శన నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటీ జాయింట్ సెక్రెటరీ డాక్టర్ నిరూప విచ్చేసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కళా శాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇశ్రత్, దివ్య, జోసెఫ్, మమత, పుష్పయాదవ్,ఆర్ పి ఎఫ్ బృందం, తదితరులు పాల్గొన్నారు. షామీర్పేట్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ మల్లారెడ్డి, తెలంగాణా గురుకుల కళాశాల కిస్టపుర్ మేడ్చల్ ప్రిన్సిపల్ శైలజ మరియు అధ్యాపకులు, విద్యార్థులు ఈ ప్రదర్శనలో పాల్గొని విద్యార్థులను ప్రశంసిస్తూ అభినందించారు.

# కార్పొరేటర్ రావుల శేషగిరితో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్న కొలుకుల జైహింద్

**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 3 (జనం సాక్షి) :** జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని బీరప్ప నగర్ లో స్థానిక ముస్లిం సోదరులు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి తో కలసి బిఆర్ఎస్ యువజన నాయకులు కొలుకుల జైహింద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నవాబ్ భాయ్, ఇబ్రహీం, మక్సూద్, జహంగీర్, మౌలానా, గౌసుద్దీన్, హనుమయ్య, మైలారం రాజు, తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు ఎస్‌కేఆర్ ట్రస్ట్ ఆర్థిక సాయం



**మర్పల్లి ఏప్రిల్ 03 (జనం సాక్షి)** మండల పరిధిలోని పట్లూర్, గ్రామానికి చెందిన దప్పు రాజు, వీర్లపల్లి గ్రామానికి చెందిన నదిమిదొడ్డి దుర్గయ్య, చాకలి మల్లయ్య, వివిధ కారణాల చేత చనిపోయారు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న ఎస్కేఆర్ ట్రస్టు చైర్మన్, వికారాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సనగారి కొండారెడ్డి అంతక్రియల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు 5 వేల చొప్పున 15 వేలను పంపించారు. ఇట్టి రూపాయలను బుధవారం పట్లూర్ ఎంపీటీసీ మొరంగపల్లి స్వప్న సురేష్ మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేల నగదు అందజేశారు. ఆయన వెంట బాలు, లక్ష్మయ్య, పీటర్, దుబాయ్, దిలీప్, సుధాకర్, అరుణ్, నారాయణరెడ్డి, చుక్కా రెడీ, మధుసూదన్ రెడ్డి, వెంకట్ ప్రవీణ్, తదితరులున్నారు.

## ఐదు క్రికెట్ జట్లతో హైడ్రేషన్ పార్టనర్‌గా బిస్లేరీ

**ఖైరతాబాద్, ఏప్రిల్ 03 (జనం సాక్షి) :** క్రికెట్ ఫీవర్ ముందుకు దూసుకెళ్ళడంలో తన వంతు పాత్ర పోషించడంలో భాగంగా ఐదు దిగ్గజ జట్లతో హైడ్రే షన్ పార్టనర్‌గా బిస్లెరీ భాగస్వామ్యం చేసుకున్న ట్లు బిస్లెరీ ఇంటర్నేషనల్ సేల్స్, మార్కెటింగ్ డైరెక్టర్ తుషార్ మల్హోత్రా బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మా ట్లాడుతూ.. ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ టైటాన్స్, ముంబై ఇండియన్స్, రాజస్థాన్ రాయల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో తమ అధికారిక హైడ్రేష న్ పార్టనర్‌గా భాగస్వామ్యాన్ని కుదుర్చుకున్నట్లు చెప్పారు. 50 ఏళ్ళకు పైగా వారసత్వంతో బిస్లరీ హైడ్రేటెడ్ గా, ఆరోగ్యంగా ఉండటం యొక్క ప్రాము ఖ్యతను చాటి చెబుతుందన్నారు. ఇది నేటి యువ తతో బలంగా కనెక్ట్ అవుతుందన్నారు.

# వేసవిలో సోనీ బీబీసీ ఎర్త్ వినోదాత్మక కార్యక్రమాలు

**ఖైరతాబాద్, ఏప్రిల్ 03 (జనం సాక్షి) :** సోనీ బీబీసీ ఎర్త్ యొక్క ప్రత్యేకమైన లైనప్‌తో ఈనెల వేసవిలో పలు వినోదాత్మక కార్యక్రమాలను రూపొందించిన ట్లు ఆ సంస్థ ప్రతినిధులు బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విభిన్న కంటెంట్ లైనప్ అన్ని వయసుల వీక్షకులను ఆకర్షించడానికి సిద్ధంగా ఉందన్నారు. బ్రెజిల్‌లోని బంగారు తలల సింహం టామరిన్‌లు, దక్షిణాఫ్రికాలో చురుకైన జి మ్నాస్టిక్ బుష్‌బేబీలు, అంతుచిక్కని తైవానీస్ ఫా ర్మోసాన్ పాంగోలిన్ వంటి అంతరించిపోతున్న జా తులను ఈ సిరీస్‌లో వీక్షకులకు అందిస్తున్నామ న్నారు. 'ఇన్‌సైడ్ ది ఆటిస్టిక్ మైండ్', 'బిగ్ లిటిల్ జర్నీస్', 'జాక్ ది రిప్పర్ : ఎ కేస్ రీఓపెన్డ్' ప్రదర్శింప బడతాయని అన్నారు. సాహస స్ఫూర్తిని రేకెత్తించ డానికి సిద్ధంగా ఉన్న ఒక మిశ్రమ కంటెంట్‌ను అం దిస్తుందన్నారు. ఆటిజం స్పెక్ట్రమ్‌పై వ్యక్తుల నుండి దృక్కోణాలను హైలైట్ చేస్తూ, ఛానెల్ 'ఇన్‌సైడ్ ది ఆటిస్టిక్ మైండ్'ని అందిస్తుందన్నారు.

## మానవసేవే మాధవసేవ



**జవహర్‌నగర్ ఏప్రిల్ 3 (జనంసాక్షి) :** పేదలను ఆదుకోవాలని, మానవసేవే మాధవసేవ అని కాలేషా అన్నారు. బుధవారం కార్పొరేషన్లో షర్మిలా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దక్షిణ భారతదేశ రాజకీయ సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు మహ్మద్ రషీద్ ద్రావిడ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలేషా మాట్లాడుతూ సాయం చేయడంలోనే మనశ్శాంతి ఉందని, ప్రతి పేదవారికి సాయం అందించాలని అన్నారు. అనంతరం పేదలకు నిత్యవసర సరకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వహీద్, స్థానికులు పాల్గొన్నారు.

# ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

**మల్కాజిగిరి (జనంసాక్షి) :** నిరంకుశ పాలన నుండి స్వేచ్ఛ వాయువులు పీల్చుకునేందుకు ప్రాణాలను పణంగా పెట్టిన యోధుడు దొడ్డి కొమరయ్య అని కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒగ్గు చంద్రశేఖర్ రావు కురుమ, జంట నగరాల ఉపాధ్యక్షులు రామ్మోహన్ కురుమ కొనియాడారు. మల్కాజిగిరి కురుమ సంఘం అధ్యక్షుడు జోగు వెంకటేశ్ కురుమ, ప్రధాన కార్యదర్శి రామిరాల రామచంద్రయ్య కురుమ ఆధ్వర్యంలో మల్కాజిగిరి చౌరస్తాలో ఏర్పాటుచేసిన దొడ్డి కొమరయ్య 97వ జయంతి వేడుకలకు వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దొడ్డి కొమురయ్య చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ సాయుధ పోరాటయోధుడు దొడ్డి కొమరయ్య కురుమ చిరస్మరణీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి కమిటీ నాయకులు వగ్గు మురళీ కృష్ణ కురుమ,ఇరుమల్ల మల్లేష్ కురుమ, జోగు



కుమారస్వామి కురుమ, కానుగంటి పరంధాములు కురుమ, పేర్నే ఆంజనేయులు కురుమ,జోగు శ్రీనివాస్ కురుమ,చేగూరి వెంకటేష్ కురుమ, కాష నగేష్ కురుమ గుంటి భీమ్రాజు కురుమ, దయ్యాల రవికుమార్ కురుమ, జోగిని పర్వతాలు కురుమ, నవీన్ కుమార్ కురుమ, రమేష్ కురుమ, సిద్దులు కురుమ,సత్యనారాయణ కురుమ మరియు బీసీ కులాల ఐక్యవేదిక అధ్యక్షులు కామల్ల ఐలన్న ఉపాధ్యక్షులు కరణం గోపి,రమేష్ గౌడ్,కోశాధికారి అప్పాల శ్రీనివాస్, బీసీ నాయకులు జీడి నవీన్ గౌడ్, వాసగోని శ్రీనివాస్ గౌడ్, పందికొండ కిరణ్ రజక, కాసర్ల నాగరాజు రజక, బాలరాజ్ గౌడ్, నరేందర్ గౌడ్ తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

# ముజీబ్ ఆధ్వర్యంలో దావతే ఇఫ్తార్



**హైదరాబాద్ (జనంసాక్షి) :** హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు, వల్లబ్‌నగర్ సబ్ రిజిస్టర్ అధికారి డాక్టర్ ఎస్. ఎం.హుస్సేని (ముజీబ్) ఆధ్వర్యంలో వల్లబ్ నగర్ కార్యాలయంలో దావతే ఇఫ్తార్ నిర్వహించారు. మేడ్చల్ మల్కాజిగిరి డిస్ట్రిక్ట్ ఆడిట్ రిజిస్టర్ శ్రీ.రవీందర్, పెద్దలు సయ్యద్ జహంగీర్, సయ్యద్ సందాని ముఖ్య అతిథిగా విచ్చేశారు. సబ్ రిజిస్టర్ అధికారులు, ఉద్యోగులు, జిల్లా కార్యదర్శి విక్రమ్ కుమార్ అసోసియేట్ అధ్యక్షుడు కె.ఆర్.రాజ్ కుమార్ ఉపాధ్యక్షులు ఓమర్ ఖాన్, మొహమ్మద్ ముజీబ్, వైదిక్ శాస్త్ర, ఖాలీద్ అహ్మద్, బొల్లిగిద్ద శంకర్, శ్రీధర్ నాయుడు, ఖుతుబుద్దీన్, ముహమ్మద్ అబ్దుల్ వహీద్, ముహమ్మద్ అక్రమ్, అసదుద్దీన్ హుస్సేని, ఉస్మాన్ అలి ఉస్మాని, రామకృష్ణ కృష్ణ రెడ్డి, సిమా ముజీబ్, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అందరికీ భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు. గంగా జమున తహసీబ్ నిర్వహించడంలో ముజీబ్ మరెవరు సాటి లేరని ముఖ్య అతిథులు ప్రశంసించారు. దేవుడు తనకిచ్చిన అరుదైన అవకాశం నలుగురికి అన్నదానం ఇంత మంచి కార్యక్రమం చేయడానికి తన తల్లిదండ్రుల ఆశీర్వాదం తన కుటుంబ సభ్యుల సహకారం మరువలేనిదని తెలియజేశారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి



**ఎల్బీనగర్, ఏప్రిల్ 3 (జనంసాక్షి)**
హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి బుధవారం నాడు డివిజన్లోని ఇన్ఫర్మేషన్ కాలనీలో జరుగుతున్న నూతన భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీ వసులు కాలనీలో మిగిలి ఉన్న విధుల్లో కూడా డ్రైనేజీ పైప్ లైన్ నిర్మించాలని కోరగా కార్పొరేటర్ స్పందించి అధికారులతో మాట్లాడి కాలనీ లో దశలవారీగా పూర్తిస్థాయిలో భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ వ్యవస్థ ఏర్పాటు అయ్యేలా చూస్తాం అని కాలనీ వాసులకి హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణం లో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని సంబంధిత సిబ్బందికి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం లో వాటర్ వర్క్స్ అధికారులు, సిబ్బంది బాలు నాయక్ , కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు శ్రీనివాస్, కాలనీ వసులు తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో ఆస్తిపన్ను వసూళ్లలో జీహెచ్‌ఎంసీ కొత్త రికార్డు

## జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్




**హైదరాబాద్, ఏప్రిల్3 (జనంసాక్షి)**
ఆస్తిపన్ను వసూళ్లలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్‌ఎంసి) రికార్డ్ స్థాయిలో అద్భుతమైన వసూళ్లను సాధించిందని జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ అన్నారు. జిహెచ్‌ఎంసి 2023-24 సంవత్సరానికి రికార్డ్ స్థాయిలో ఆస్తి పన్ను వసూలైన నేపథ్యంలో, అందుకు కృషి చేసిన అధికారులు సిబ్బందికి బుధవారం బంజారా హిల్స్ లోని బంజారా భవన్ లో అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ రోనాల్డ్ రోస్ మాట్లాడుతూగతంలో కంటే ఎక్కువ , లక్ష్యాన్ని మించి పన్ను వసూలు కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎన్నో అభివృద్ధి పనులను ద్వారా ప్రజలకు మౌలిక వసతులు కల్పన సుస్థిర అధ్భివృద్ధికి జరగాలంటే పన్నుల వసూలు సవ్యంగా కావాలన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరం వరకు ఆస్తి పన్ను బకాయిలపై వన్ టైమ్ సెటిల్‌మెంట్ (OTS) పథకం అమలుతో మంచి ఫలితాలు వచ్చాయన్నారు. అధికారులు, స్పెషల్ ఆఫీసర్లు ఆయా సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పన్ను చెల్లింపుదారులను ప్రోత్సహించడంతో ఈ ఏడాది దాదాపు రూ.300 కోట్లకు పైగా పన్ను వసూళ్లు జరిగిందని తెలిపారు. వివిధ కేటగిరీ ఉద్యోగు లు పూర్తి బాధ్యత,శ్రద్ధతో భాగస్వాములైనారని, జోనల్ స్థాయిలో క్షేత్ర పరిధిలో మైక్రో ప్లానింగ్ అమలు చేయడంతోఈ ఫలితాలను చూసామని, పన్నుల వసూళ్లలో భాగస్వాములైన ప్రతి ఒక్కరిని ఈ సందర్భంగా కమిషనర్ అభినందించారు. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది రూ. 261 కోట్లకు పైగా ఆస్తిపన్ను అదనంగా వసూలైందన్నారు.

**గత సంవత్సరం**
2022-2023లో ఆస్తి పన్ను సేకరణ రూ. 1660.38 కోట్లు కాగా, 2023-2024 సంవత్సరం 1921.58 కోట్ల రూపాయల పన్ను వసూలైందన్నారు.చివరిరోజైన మార్చి,31న 129.35 కోట్ల రూపాయల పన్ను వసూళ్లు నమోదు అయిందని తెలిపారు. ఎర్లీ బర్డ్ అమలుతో గత ఏడాది 740 కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందని, ఈ సంవత్సరం 800 కోట్ల రూపాయల ఆదాయం వస్తుందని అంచనా వేసామన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి అనుకున్న లక్ష్యం సాధించాలని కోరారు. వాస్తవంగా జిహెచ్‌ఎంసికి ఆస్తి పన్ను ద్వారా రావాల్సిన ఆదాయం వచ్చేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్దామని అన్నారు. ఈ సందర్భంగా అత్యధికంగా పన్ను వసూల్లు చేసిన బిల్ కలెక్టరుకు, ట్యాక్స్ కలెక్షన్ ఇన్స్పెక్టర్లకు, డిప్యూటీ కమిషనర్లకు ప్రశంసా పత్రాలను కమిషనర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జిహెచ్‌ఎంసి అడిషనల్ కమిషనర్లు, స్నేహ షబరిష్, శివ కుమార్ నాయుడు, కే శ్రీవాస్తవ, నళిని పద్మావతి , గీత రాధిక జయరాజ్ కెన్నెడీ, యడియాగిరి రావు, సత్యనారాయణ, జోనల్ కమిషనర్లు, రవి కిరణ్, అభిలాష అభినవ్ హేమంత్ బార్కడే,ముకుంద రెడ్డి వాల్యుయేషన్ ఆఫీసర్ మహేష్ కులకర్ణి డిప్యూటీ కమిషనర్‌లు ఏఎంసీలు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమరయ్య జయంతి

**చేవెళ్ల, ఏప్రిల్ 03 (జనంసాక్షి) :** తెలంగాణ సాయుధ పోరాటంలో తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి మండల కేంద్రంలో వివిధ పార్టీల నాయకులు ఘనంగా నిర్వహించారు. బుధవారం దొడ్డి కొమరయ్య 97 వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ పార్టీల నాయకులు కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకి తెలంగాణ విముక్తి కోసం భూస్వాములు జాగిర్ధాలు దేశ్ ముఖ్ లతో వీరోచితంగా పోరాడిన వీరుడు కొమురయ్య అన్నారు. ప్రాణాలను అర్పించిన తెలంగాణ సాయుధ రైతంగా తొలి అమరుడు దొడ్డి కొమురయ్య ప్రజల గుండెల్లో నిలిచిన యోధుడని కొనియాడారు. ఆయన పోరాటం నేటి యువతకు స్ఫూర్తి దాయకమన్నారు. ఆయన ఆశా సాధన అందరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల వివిధ పార్టీల రాజకీయ నాయకులు కురుమ సంఘం నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్యకు ఘన నివాళులు



**కాప్రా, ఏప్రిల్ 3 (జనంసాక్షి) :** తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో బుధవారం కమలానగర్ సిపిఎం జిల్లా కార్యాలయంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరుడు దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. సామాజిక ఉద్యమ నేత సిహెచ్ నాగేశ్వరరావు, ప్రముఖ ట్రేడ్ యూనియన్ నాయకులు జె చంద్రశేఖర్, గొడుగు యాదగిరిరావు, కోమటి రవి, జయ ప్రకాష్, శ్రీమన్నారాయణ, సిహెచ్ నాగేశ్వరావు, శారద, శివన్నారాయణ, పి బి చారి, సంతోష్, బాలు, వెంకన్న, వెంకట్, సిహెచ్ నాగేశ్వరరావు, గౌస్య, శోభ, శ్రీమన్నారాయణ, శివన్నారాయణ, జయప్రకాష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు.

# ఈవీఎం యంత్రాల మొదటి అవగాహన కల్పించాలి



**వికారాబాద్ రూరల్ (జనంసాక్షి) :** లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఇవిఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి తెలిపారు. బుధవారము కాల్లెక్టరేట్ వీడియో కాన్ఫరెన్సు హాలు నందు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిదుల సమక్షంలో ఎన్నికలకు సంబంధించి జిల్లాలో కంట్రోల్ యూనిట్లు, బ్యాలట్ యూనిట్లు, వివి ప్యాట్ల మొదటి దశ రాండమైజేషన్ నిర్వహించారు. ప్రక్రియ పూర్తి చేసి కంప్యూటర్ స్క్రీన్ ద్వారా చూపించారు. జిల్లాలో మొత్తం 1133 పోలింగ్ స్టేషన్లు ఉన్నవని,అదనంగా 15 పోలింగ్ స్టేషన్లు అదనంగా కలుపుకొని మొత్తం 1148పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని , బ్యాలట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, 25% శాతం తో, వి వి ప్యాట్లు 40%శాతంతో కలిపి అలాట్ చేయడము జరిగిందని తెలిపారు. మూడు రౌండ్లు పూర్తి అయిన తర్వాత ఫైనల్ చేస్తామన్నారు. జిల్లా లో నాలుగు నియోజకవర్గాలు వికారాబాద్, తాండూర్, పరిగి, కోడంగల్ నియోజకవర్గాలకు అల్లాట్ చేస్తామన్నారు. మొదటి రాండమైజేషన్ పూర్తి అయిన బ్యాలెట్ యూనిట్ లు 2210, కంట్రోల్ యూనిట్ లు 1637, వివి ప్యాట్‌లు 1734 , లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్ లైన్ విధానం ద్వారా పారదర్శకంగా ర్యాండంమైజేషన్ నిర్వహించి కేటాయించడం జరిగిందన్నారు.